ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకోసం కృషి చేయాలి

నవతెలంగాణ-తొగుట



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. రాత్రి వరకు కొనసాగిన ఈ టీఎల్ఎం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మెలలో 23 పాఠశాలల నుంచి 176 టీఎల్ఎం ప్రదర్శించారన్నారు. ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎం విద్యార్థులకు ఉపయోగ పడేలా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి పని చేసి ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వి.నర్సయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ చిక్కుడుకుమార్, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గజ్వేల్



టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాపరెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మెన్ రాజమౌళిలు మహతి ఆడిటోరియంలో శుక్రవారం ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాల న్నారు. మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, కో కన్వీనర్ విద్యాసాగర్, జోన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పాపిరెడ్డి, పర్వతం నర్సయ్య, శేషాచారీ, విద్యాదర్ రెడ్డి, శంకర్ నాగరాజు, రాములు, యూసుఫ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-న్యాల్‌కల్



ప్రజల అత్యవసర చికిత్స కోసం మండలంలో అంబులెన్సు ఏర్పాటు చేయాలని జెడ్పీ సమావేశంలో మంత్రి హరీశ్‌రావును జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ కోరారు. న్యాల్కల్ మండలంలోని 39 గ్రామాల ప్రజలకు అనుకూలంగా రెండు ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఉన్నపటికీ.. మండల కేంద్రం మరియు మిర్జాపూర్ (బీ)లో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లకు రాత్రి వేళలో మరియు అత్యవసర చికిత్సల కోసం వచ్చే పేషెంట్స్ కోసం 108 అంబులెన్సు వాహనం ఏర్పాటు చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, కలెక్టర్, జిల్లా చైర్మెన్‌లు, జడ్పీటీసీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లుపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎల్లుపల్లిలో సుమారు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డిలు ప్రారంభించారు. ప్రైమరీ పాఠశాల నుంచి గ్రామ చివరి వరకు సుమారు 200 మీటర్లు వరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు సర్పంచ్ జయశ్రీ రమేష్ తెలిపారు. రోడ్డు నిర్మాణంతో రైతులకు, గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఉపసర్పంచ్ రజనీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-కంగ్టి

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఎమ్మెల్యే తనయుడు, యువనాయకులు రోషన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కంగ్టిలో జాదవ్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంజార ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పాటు ప్రతీ వ్యక్తి క్రీడల్లోనూ రాణించాలన్నారు. మారుమూల ప్రాంతంలో ఇంతపెద్ద టౌర్నమెంట్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని.. సహనంతో ఆటలాడాలని క్రీడాకారులకు సూచించారు. ఈఆటలో గెలుపొందినవరికి ప్రథమ బహుమతిగా రూ.55,555గాను, ద్వితీయ బహుమతిగా రూ.22,222 అందించనున్నట్టు నిర్వాహకులు నెహ్రూ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, హంగిర్గ సర్పంచ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-మునిపల్లి



స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటియు నాయకుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. స్కీమ్ వర్కర్ల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వారి సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు గోవింద్, ఐకెపి వివో ఏల సంఘం మండల అధ్యక్షులు మొగులయ్య, కార్యదర్శి రాములు, లింగమయ్య దినకర్, శేఖర్, ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు సంగీత, జరణమ్మ, లక్ష్మి, అనసూయ, నర్సమ్మ, మొగులమ్మ, నిర్మల, విజయలక్ష్మి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలోని ఇంటిపై నుంచి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



నూతనంగా నిర్మిస్తున్న ఇంటిపై నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్నాపూర్ పద్మారావు నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఓ ఇంటి పై నుంచి.. అందాద 30 ఏండ్లు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి కింద పడ్డాడు. తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని ఆచూకి తెలిసినచో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఏఎస్ఐ సురేందర్ రెడ్డి తెలిపారు.

2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి డిజిటల్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ 2023 క్యాలెండర్‌ను షాపు యజమాని సిల్వేరి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, రైతుబంధు మండల సమితి అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అనగోని లింగం గౌడ్‌లతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంగు పురేందర్, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి చిన్న మల్లయ్య, అక్కెనపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయకులు సంద బాల్‌లింగం, మద్దూరు నర్సిం లు, చింతల కిష్టయ్య, శ్రీకాంత్ యాదవ్, పంగ లింగం, ముష్కీరు పర్శ రాములు గౌడ్, నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడులు

నవతెలంగాణ-మద్దూరు



వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా రైతులకు అధిక దిగుబడులు వస్తాయని చేర్యాల ఏడీఏ రాధిక అన్నారు. మద్దూరు గ్రామంలో మహ్మద్ హమీద్ అనే రైతు పొలంలో వరిలో వెదజల్లే పద్ధతిని ఆమె శుక్రవారం పరిశీలించారు. ఆ పద్ధతిని పరిశీలిస్తూ తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా ఎకరానికి 10-12 కిలోల విత్తనం సరిపోతుందన్నారు. ఈ సాగు వల్ల పంట దిగుబడి 15-20శాతం వరకు ఎక్కువ వస్తుందన్నారు. పంట పెట్టుబడి తక్కువగా ఉంటుందన్నారు. 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందని.. కూలీల ఖర్చు కూడా అధిగమించవచ్చు అన్నారు. రసాయన ఎరువులు తగు మోతాదులో వాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, అగ్రిస్ ప్రతినిధి మనోహర్ రైతులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్‌డిపో మేనేజర్‌గా సురేఖ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో నూతన మేనేజర్‌గా సురేఖ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు హయత్‌నగర్ బస్‌డిపోకు మేనేజర్‌గా బదిలీ అయ్యారు. సురేఖ గతంలో గజ్వేల్ బస్‌డిపో సిఐగా పనిచేశారు. అయితే బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోలో విధులు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. కార్మికులు సిబ్బంది ఎంతో సహకరించారన్నారు. షాద్‌నగర్ డిపో నుంచి గజ్వేల్‌కి వచ్చిన సురేఖ గతంలో ఇక్కడ పనిచేసినట్టు తెలిసిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో కొంత ఆదాయంలో ఉందన్నారు. బదిలీపై వెళుతున్న శ్రీనివాసరావుకు, బదిలీపై గజ్వేల్ కు వచ్చిన డిపో మేనేజర్‌కు కార్మికులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పంచాయతీ సెక్రటరీల ఇష్టారాజ్యం

- టీచర్లకు బయపడుతున్న డీఈఓ
- పంట నష్టపరిహారమేదీ
- రోడ్ల మరమ్మతులకు రూ.349 కోట్లు
- చేపపిల్లల నాణ్యతపై రాజీపడొద్దు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 86 శాతం ప్రసవాలు
- వాడి వేడిగా జెడ్పీ సర్వ సభ్య సమావేశం
- వైద్య ఆరోగ్య శాఖ భేష్ : మంత్రి హరీష్‌రావు



వైద్య ఆరోగ్య శాఖ కృషి అభినందనీయం



జిల్లాలో ప్రభుత్వాసుపత్రుల్లో 86 శాతం ప్రసవాలు జరిగేట్లు కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ పనితీరును మంత్రి హరీశ్‌రావు, పలువురు జెడ్పీటీసీ, ఎంపీపీలు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1782 ప్రసవాలు, ప్రయివేట్ ఆసుపత్రుల్లో 319 ప్రసవాలు జరిగాయంటే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న నమ్మకానికి నిదర్శమన్నారు. పుట్టిన బిడ్డలకు గంటలోపే పాలు పట్టించే విషయాన్ని కూడా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయబడుతున్నాయన్నారు. టీపాస్ స్కానర్ సంగారెడ్డి, జహీరాబాద్ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. జిల్లాలో 288 రోడ్ల నిర్మాణం కోసం రూ.349 కోట్లు మంజూరైనట్లు తె లిపారు. పనుల్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 134 నూతన గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. ఎక్కడైనా భవనాలు కావాల్సి వస్తే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌కు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, మాణిక్‌రావు, భూపాల్‌రెడ్డి, క్రాంతి కిరణ్, చేనేత డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కలెక్టర్ శరత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇష్టారీతిన ఇంటి నిర్మాణాలకు పర్మీషన్లు ఇస్తూ ఎవరూ చెప్పినా వినకుండా ప్రభుత్వ జాగాల్లో నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారంటూ పలువురు జెడ్పీటీసీలు మండిపడ్డారు. శుక్రవారం జెడ్పీ సమావేశం చైర్‌పర్సన్ మంజుశ్రీ అధ్యక్ష తన జరిగింది. ఎజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్య దర్శులు ప్రజా ప్రతినిధుల్ని లెక్కచేయట్లేదని, ఇళ్ల నిర్మాణంలో డబ్బులు తీసుకుంటూ పర్మీషన్లు ఇస్తున్నారని విమర్శించారు. రాయికోడ్ జెడ్పీటీసీ మల్లిఖార్జున్ పటేల్ మాట్లాడుతూ.. పది, ఇరవై వేలు తీసుకుంటూ అడ్డగోలుగా ఇళ్లకు అనుమతులి స్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. 'మీకన్న ముది రిపోయారు' అంటూ డీపీఓను ఉద్దేశించి అన్నారు. చైర్ పర్సన్ జోక్యం చేసుకుంటూ జిల్లాలో కార్యద ర్శులు ఇష్టం వచ్చినట్లు అనుమతులిస్తున్నది నిజమేనన్నారు. దౌల్తాబాద్ అంగడిలో డబ్బులు వసూలు చేస్తున్నారని జెడ్పీటీసీ ఆరోపిం చారు. స్కూల్ స్థలంలో షెడ్లు వేసినా పట్టించుకోవట్లేదని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఏర్పడిన పంట నష్టానికి పరిహారం ఎందుకు మంజూరు కాలేదని రాయికోడ్ జెడ్పీ టీసీ ప్రశ్నించారు. పంట నష్టం నివేదిక పంపామని, నష్టపరి హారం మంజూరు కాలేదని డీఎఓ తెలిపారు. కొందరికి కొత్త పాసుపుస్తకాలు రానందున రైతు బంధు పడట్లేదని కల్హేర్ జెడ్పీటీసీ అధికా రుల దృష్టికి తెచ్చారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా జోక్యం చేసుకుని బ్యాంకర్లతో మాట్లాడని డీఎఓను ఆదేశించారు. జహీరాబాద్ వ్యవ సాయ ఆఫీస్ నిర్మాణానికి నిధులు కావాల్సి ఉన్నందున పాత భవనం స్క్రాప్ అమ్మిన డబ్బుల్ని ఇవ్వాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు కోరా రు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సదాశివ పేటలో ఐదు వేలు, కొండాపూర్‌లో మూడు వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని, వారికి పోజిషన్ చూయించేందుకు మంత్రి చొరవ చూపాలని కోరారు. దళితబంధు పథకంలో 400 మందికి ఎమ్మె ల్యే నిధుల్లో కొంత, ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5 కోట్లు తమ కోటాగా కేటాయించాలని మంతికి వినతిపత్రం అందజేశా ం. మంత్రి స్పందిస్తూ నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.

టీచర్లకు బయపడుతున్న డీఈఓ

విద్యా శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ డీఈఓ రాజేష్‌పై మండిపడ్డారు. జిల్లాలో కొందరు టీచర్లు, ఎంఈఓలు, హెచ్ఎంల పనితీరు బాగలేకపోయినా డీఈఓ పట్టించుకోవడంలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. హత్నూర జెడ్పీటీసీ అంజనేయులు మాట్లాడుతూ బోర్పట్ల హెచ్ఎంను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ నిర్వహణలో అశ్రద్ధ చూపుతున్నారని డీఈఓ దృష్టికి తెచ్చారు. ఆందోల్ జెడ్పీటీసీ అర్జునయ్య మాట్లాడుతూ ఆరు నెళ్లుగా డీఈఓకు పిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదన్నారు. టీచర్లు బడికి రావట్లేదని, రియల్ ఎస్టేట్, రాజకీయం చేస్తున్నారని పోటోలు, వీడియోల ఆధారాలతో పిర్యాదు చేసిన డీఈఓ ఎందుకు పట్టించుకోవట్లేదని ప్రశ్నించారు. ఆఫీస్‌లో కూర్చోవడమే మీ పనా అని ప్రశ్నించారు. నాగిల్‌గిద్ద జెడ్పీటీసీ రాథోడ్ రాజు మాట్లాడుతూ పిల్లలు డ్రాపౌట్ అవుతున్నా పట్టించుకోవట్లేదన్నారు. ఎంఈఓ శ్రీనివాస్ మండల సమావేశాలకు రాడని, నాలుగు మండలాలకు ఇంచార్జీగా ఉండి ఎక్కడా పనిచేయట్లేదన్నారు. డీఈఓ ఆఫీస్‌లో వసూళ్ల దందా నడుస్తుందన్నారు. డీఈఓకు ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో తెల్వదన్నారు. టీచర్లు, యూనియన్లకు డీఈఓ భయపడుతున్నాడన్నారు. కోహీర్ జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలంలోని దిగ్వాల్ ప్రభుత్వ స్కూల్ ఎస్ఎస్‌సీ సెంటర్‌ను రద్దు చేసి ప్రయివేట్ స్కూల్‌కు ఇవ్వడం దేనికని ప్రశ్నించారు. పాత సెంటర్‌నే కొనసాగించాన్నారు ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ సెంటర్ మార్పు నీకేం పనయ్యా అంటూ మందలించారు. జహీరాబాద్‌లో ఉర్దూ టీచర్లను పెట్టాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్ మాట్లాడుతూ రాంచంద్రాపురం జెడ్పీ స్కూల్ ఎహెచ్ఎం ఎక్కడా పనిచేయట్లేదన్నారు. వట్‌పల్లి ఎంపీపీ కృష్ణవేణి మాట్లాడుతూ మండలంలో టీచర్లను డిప్యూటేషన్‌పై పంపుతున్నారని, దీని వల్ల పిల్లలకు చదువులు చెప్పట్లేదన్నారు. టీచర్ల కోసం కాకుండా పిల్లల కోసం పనిచేయాలని కోరారు. అదనపు కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ టీచర్లు, హెచ్ఎంలు, ఎంఈఓల పని తీరుపై రిపోర్టు ఇవ్వాలని, పని చేయని వాళ్లను మార్చాలని ఆదేశించారు. నాసిరకం చేపపల్లిల్ని వదులుతున్నారని పుల్కల్ ఎంపీపీ మంత్రి దృష్టికి తెచ్చారు.

రోడ్ల మరమ్మతులకు రూ.349 కోట్లు

జిల్లా వ్యాప్తంగ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ ద్వారా రోడ్ల మరమ్మతుల కోసం రూ.349 కోట్లు మంజూర య్యాయి. వెంటనే టెండర్లు పిలిచి పనుల్ని చేయించాలి. వేసవిలో పనులన్నీ పూర్తవ్వాలని మంత్రి ఆదేశించారు. నిధులొచ్చి నెల గడిచినా టెండర్లు పిల్వకపోవడం సరికాదన్నారు. కలెక్టర్ ప్రతి 15 రోజులకు సమీక్షించి పనుల్ని పూర్తి చేయించాన్నారు. పలువురు సభ్యులు తమ మండలంలోని రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జీల గురించి మాట్లాడారు. ఇరిగేషన్‌పై చర్చలో రాయిచెర్వు, పెద్దచెర్వుల పనులు చేసినా కాల్వల నిర్మాణంలో జాప్యం జరుగుతుందన్నారు. ఖాజీపల్లి చెర్వులో కబ్జా చే సి వేసిన వెంచర్‌ను వెంటనే తొలగించాలన్నారు.

సహజ సిద్ధ పంటలతో ఆరోగ్యానికి మేలు

- అరణ్య ఫార్మా కల్చర్ విధానం భేష్..
- పండించిన పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం
- 90శాతం సబ్సిడీ పై బోర్లు, విద్యుత్ సదుపాయం
- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-ఝరాసంగం

అరణ్య ఫార్మా కల్చర్‌లో సహజ సిద్ధంగా పండిస్తున్న పంటలు భవిష్యత్ తరాల పిల్లల ఆరోగ్యాలకు ఎంతో మేలు చేకూరుస్తాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిడెకన్నె గ్రామ శివారులో అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, జిల్లా కలెక్టర్ శరత్‌తో కలిసి సందర్శించారు. అరణ్య సంస్థకు వచ్చిన వారికి సీఈఓ కొప్పుల పద్మ, డైరెక్టర్ కొప్పుల నరసన్న మహిళా రైతులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్స్‌ను పరిశీలించారు. అరణ్య ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటలు విధానాలు పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. సాగులో భాగంగా రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలు పరిష్కరిం చేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. బిడెకన్నె మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులు సాగులో భాగంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగులో భాగంగా 90 శాతం సబ్సిడీపై కమ్యూనిటీ బోర్ల తవ్వకం, నీటి నిల్వ కట్టడాలు, డ్రిప్పు సౌకర్యం, విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సేంద్రీయ విధానంలో పండించిన పంటలు తమకు నెలకు సరిపడా పప్పు దినుసులు లాభం చూసుకొని అందించాలని సూచించారు. మీరు పండించిన పంటలకు మార్కెటింగ్ చేసుకోవడానికి సంగారెడ్డి జహీరాబాద్ పటాన్చెరులలో స్టాళ్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సేంద్రియ విధానంతో భూమి, పర్యావరణంతో పాటు తినే పంటలతో ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు. ఇక్కడ అవలంబించే పద్ధతులు భవిష్యత్ తరాలకు మంచి విధానమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. టీఎస్ఎంఐడిసి చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆయా శాఖల జిల్లా అడిషనల్ కలెక్టర్‌లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు సిహెచ్ ఎల్లయ్య, నర్సింహారావు, శ్రీనివాసరావు, సురేష్ మోహన్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలు కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకచెవుల సతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మృతురాలి కుటుంబాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ శుక్రవారం పరామర్శించి.. ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు గణేష్, బీఆర్ఎస్ నాయకులు బేతి మధుసూదన్ రెడ్డి, మేకల శ్రీనివాస్, పాఠశాల ఎస్ఎమ్సీ చైర్మెన్ బోయిని మల్లేష్, జుట్టు సుధాకర్, శశిధర్, రఘునందన్, బాలస్వామి తదితరులున్నారు.

ఖేడ్ నుంచి శబరిమలకు ఆర్టీసీ బస్సు





నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ టీఎస్ఆర్‌టీసీ డిపో నుంచి కేరళ శబరిమలకు అయ్యప్ప స్వాములు కోసం నూతన బస్సులను జెండా ఊపి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు గతంలో ప్రైవేటు వానములో శబరిమలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులకు పడ్డారన్నారు. అందుకుగాను ప్రత్యేకంగా అయ్యప్ప స్వాముల కోసం శబరిమలకు బస్సును ప్రారంభించామన్నారు. కాగా అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆర్టీసి అధికారులు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..

మండలంలోని పోతన్‌పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సునీత, శాతం లక్ష్మితో పాటు నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మరోకరికి కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే తనయులు, యువ నాయకులు రోషన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రుబీన నజీబ్, మానూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు,సర్పంచ్ రాములు, నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజుకు ఘన సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్



ఇటీవలే రాష్ట్ర స్థాయి కళారత్న అవార్డు పొందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజును గజ్వేల్ సీఎం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, నాచారం టెంపుల్ మాజీ చైర్మెన్ యాదగిరి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు భక్తి మార్గం వైపు మొగ్గు చూపే విధంగా కృషి చేస్తూ రామకోటి రాయడానికి పుస్తకాలు పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. కోటి రామనామాలకు పైగా లికింపజేసీ శత కోటి రామ నామాలు లిఖింపజేసే దిశగా పనిచేస్తూ, విశిష్ట కళా నైపుణ్యంతో వివిధ ప్రతేక సందర్భాల్లో చిత్రాలను నానాలతో, బియ్యంతో, కహరగాయలతో, వరి ధాన్యంతో, సబ్బు బిళ్ళ మీద చిత్రాలను అద్భుతంగా చిత్రీకరిస్తున్నారని కొనియాడారు. ఆయన కళానైపుణ్యం గుర్తించి హైదరాబాద్‌లో సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు అందజేశారన్నారు. గజ్వేల్ ప్రాంత వాసి అయిన రామకోటి రామరాజుకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉన్నదన్నారు. కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, రహీమ్, బీఆర్ఎస్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ ఆర్కే శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు కిషన్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, బాలకుమార్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇల్లు కోసం ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండలం మేదినిపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు విషయంలో ఓ వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేదినిపూర్ గ్రామంలో మూడేండ్ల క్రితం 52 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. నిర్మించే సమయంలో ఖాళీ స్థలం ఇచ్చినవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఆ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం నిర్మాణం పూర్తయిన 52 ఇండ్లకు పట్టాలను పంపిణీ చేసి.. మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ముగ్గురు సర్టిఫికెట్లు లేకున్నా ఆక్రమించుకున్నారని అధికారులు నోటీసులు జారీ చేశారు. మరోపక్క ఇండ్లు మంజూరై సర్టిఫికెట్ పొందిన వారు బయట ఉంటున్నారు. దీంతో వారిని ఖాళీ చేయమని నోటీసులు జారీ చేశారు. ఆయనప్పటికీ ఖాళీ చేయకపో వడంతో పోలీసులు వచ్చి ఖాళీ చేయించే ప్రయత్నం చేశా రు. దాంతో నంగి కనకయ్య అనే వ్యక్తి తన ఇంటిని ఖాళీ చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని కత్తితో ఆత్మహత్య చేసుకో పోయాడు. పోలీసులు అడ్డుకుని అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

నాటేసిన ఐటీ ఉద్యోగులు

రైతు జీవనం తెల్సుకునేందుకు ఒకరోజు పొలంలోకి..



నవతెలంగాణ-రామచంద్రాపురం

నిత్యం కంప్యూటర్లు, ల్యాప్టాప్‌లు మరియు వారాంతపు చివరి రోజులు శని, ఆదివారాల్లో పార్టీలు, పబ్బులు, రెస్టారెంట్లు, సినిమాలు అంటూ బిజీగా, జల్సాగా కాలం గడిపే ఐటి ఉద్యోగులు వినూత్న రీతిలో రైతులుగా మారారు. ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టే రైతన్నల జనజీవనం ఎలా ఉంటుందో అనే విషయాలు తెలుసుకు నేందుకు హైదరాబాద్లోని వివిధ కంపెనీలలో పని చేసే ఐటీ ఉద్యోగులు శుక్రవారం తెల్లాపూర్ లోని వ్యవసాయ భూముల్లో రైతులను కలిసి వారు చేసే పనులలో సైతం చేయి కలిపారు. స్వయంగా పొలాల్లో వరి నాట్లు వేస్తూ పంటలు ఎలా పండిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. ఒకరోజు ఇలా రైతులతో కలిసి వ్యవసాయం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి ఉద్యోగులు అనిల్, భాస్కర్, తేజేశ్వర్, ప్రజ్ఞాన్, సుచిత్ర, చైతన్య, సాహూ, సౌమ్య, నికిత, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోపే అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఏడాదిలోపే అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవాలని ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో రెండో వార్డులో సీసీరోడ్లు, మురికి కాలువ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో పరిధిలో 20 వార్డుల్లో సీసీరోడ్లు, మురికి కాలువల పనులు కూడా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మొదటి దఫలో రూ.23 కోట్లను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో మంజూరు చేసినట్టు చెప్పారు. కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుతుందన్నారు. మున్సిపల్ కౌన్సిల్ రజిత గౌడ్, ఉప్పల మెట్టయ్య, రహీం, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మార్కెట్ డైరెక్టర్ మతిన్, కొండపోచమ్మ డైరెక్టర్ ఆర్కే శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ తదితరులు పాల్గొన్నారు.


బ్రిడ్జి కోర్స్‌తో సంబంధం లేకుండా ఉద్యోగాలివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



బ్రిడ్జి కోర్స్‌కు సంబంధం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని, అప్లికేషన్ తేదీ పొడిగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో డిఎంఅండ్‌హెచ్ఓ గాయత్రీ దేవికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీఎస్సీ నర్సింగ్ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టిందని.. అయితే అందులో బ్రిడ్జి కోర్స్ సర్టిఫికెట్ ఉన్న వాళ్ళు మాత్రమే అర్హులని షరతులు పెట్టారన్నారు. దీంతో పాటు రెండ్రోజులే అప్లికేషన్‌కి సమయం ఇవ్వడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎన్ఎం మరియు బీఎస్సీ నర్స్ చేసిన అభ్యర్థులకు 2019 వరకు కోర్స్ లేదని.. దీంతో అప్రెంటిస్ చేశారన్నారు. అయితే బ్రిడ్జి కోర్స్ అని పే రు మార్చడం సిగ్గుచేటని.. 2019 వరకు కోర్స్ చేసిన వాళ్ల పరిస్థితి ఎంటని ప్రశ్నించారు. బ్రిడ్జి కోర్స్ 2020లో వచ్చిందని.. 2019 వరకు లక్షల ఫీజులు కట్టి కోర్సు చేసిన వాళ్ళ పరిస్థితి ఏం కావాలన్నారు. కాబట్టి ప్రభుత్వం నామినల్‌గా అప్లికేషన్ తీసుకొని మార్కులను బట్టి జాబ్స్ ఇవ్వాలన్నారు. లేని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అందర్నీ ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, దిలీప్, అరుణ్, అభ్యర్థులున్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
శనివారం 07 జనవరి 2023



భేల్ పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ పద్మశాలి సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. పటాన్చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భేల్ పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ను పద్మశాలి కులబాంధవుల సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ చీఫ్ పాట్రన్ సోమదాసు, అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి వీణ నారాయణ, చీఫ్ అడ్వైజర్ చిరంజీవులు, యాదయ్య మరియు బూస రమేష్, రాము, మధుసూదన్, గోపాల్, శ్రీహరి, రవికుమార్, పండరినాథ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తుమ్మ భూమున్న మృతి పట్ల నీలం మధు ప్రగాఢ సంతాపం

నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ భూమున్న అనారోగ్యంతో మృతి మృతి చెందాడు. కాగా భూమన్న కుటుం బాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముది రాజ్ శుక్రవారం పరామర్శించి.. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల చేతుల మీదుగా రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందజేయించారు. తుడుం శ్రీనివాస్, జిల్లా అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



నేడు రామచంద్రాపురానికి మంత్రి రాక

- రూ.17.5 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో అభివృద్ధి పనులను నేడు(శనివారం) రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నారని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను డివిజన్లో అంచలంచెలుగా నెరవేరుస్తున్నామన్నారు. సుమారు రూ.17.5 కోట్లతో తలపెట్టిన సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు, పార్కుల ప్రారంభోత్సవానికి మంత్రి హరీశ్‌రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మజీ శాసన మండలి ప్రోటెం చైర్మెన్ భూపాల్ రెడ్డి విచ్చేయునున్నారన్నారు. కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



వైద్యం, అంబులెన్స్ సౌకర్యం కల్పించండి

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలానికి వైద్యంతో పాటు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని జెడ్పీ సమావేశం సందర్భంగా మంత్రి హరీశ్‌రావును ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ కోరారు. మారుమూల ప్రాంతమైన గుమ్మడిదల మండలాన్ని అభివృద్ధిలో ప్రత్యేక దృష్టితో చూడాలన్నారు. అంతేకాకుండా సమావేశంలో భాగంగా పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి.. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.



మధ్యాహ్న భోజనంలో గుడ్డు ఇవ్వండి

నవతెలంగాణ-జిన్నారం

ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారంతో పాటు బాయిల్డ్ ఎగ్ ఇవ్వాలని ఎంపీపీ రవీందర్ గౌడ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశంలో కోరారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారంతో పాటు ఉడకబెట్టిన గుడ్డును కూడా పంపిణీ చేయాలని సభలో మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఇమ్యూనిటీ పవర్ పెంచుకోవడానికి పౌష్టికా హారంతో పాటు ఎగ్ పెట్టడం మంచిదని.. విద్యార్థులు ఎలాంటి ఆరోగ్య సమస్య లు దరి చేరకుండా ఉంటాయని ఆయన సభలో ప్రస్తావించారు.

సదాశివపేటలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-సదాశివపేట

సీపీఐ-2023కు సంబంధించి సదాశివపేటలో పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించి సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద పార్టీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మహిళల హక్కుల కోసం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించి సమస్యల పరిష్కా రం కోసం ముందుకు రావాలన్నారు. రాబోవు కాలంలో జరిగే పోరాటలకు మహి ళలు అండగా ఉండాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ మండల పార్టీ సభ్యులు షఫీ, శంకరప్ప, మద్దికుంట రమేష్, రాధ, మహిళా సమాఖ్య కార్యదర్శి లక్ష్మి, మనీ షా, మద్దికుంట లక్ష్మి, పోల లక్ష్మి, సత్యమ్మ, గార్లపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని రేపు(ఆదివారం) సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాలలో 50 మంది మహిళా టీచర్లకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఉపా ధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపురం దుర్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చేనేత జౌళి అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, ప్రముఖ న్యాయ వాది శైలజ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్ తదితరులు పాల్గొంటారన్నారు. జిల్లాలోని మహిళా ఉపాధ్యాయునిలు పెద్ద ఎత్తున పాల్గొలని విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతంలో క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయం



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామీణ ప్రాంతమైన రేజింతల్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని గ్రామ యువకులు అన్నారు. కాగా శుక్రవారం అట్టహాసంగా రేజింతల్‌లోని మల్లారెడ్డి గ్రౌండ్‌లో రేజింతల్ క్రికెట్ టోర్నమెంట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. సమీప గ్రామాల క్రికెట్ జట్లు ఉల్లాసంగా పాల్గొన్నాయి. కాగా గెలిచిన వారికి బహుమతులు అందించారు. సర్పంచ్ కుతుబుద్దీన్, క్రికెట్ నిర్వాహకులు శ్రీకాంత్, మల్లేష్, గ్రామ యువ నాయకులు రేజింతల్ సాయి అరుణ్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, హాసిన్, మల్‌రెడ్డి, మజారుద్దీన్, ఇంతియాజ్ , శ్రీనివాస్, క్రికెట్ యువకులు మల్లేష్, సాయి చరణ్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, క్రికెట్ అభిమానులు యువకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు కేటాయించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

గూడులేక ఎంతోమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని.. అర్హులైన వారందరికీ వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోర్గి బీమన్న డిమాండ్ చేశారు. జుకల్ శివారులో గల డబుల్ బెడ్ రూం ఇండ్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. ఇండ్ల నిర్మాణం నాసిరకంగా, అసంపూర్తిగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు కిటికీలు, తలుపులు, సిమెంటు పనులు పూర్తి కాలేదన్నారు. పేదలందరికీ ఇండ్లు కేటాయించకుంటే.. పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. ఖేడ్ అధ్యక్షుడు అలిగే జీవన్ మాట్లాడుతూ.. బీఆరెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతు కాలం గడుపుతున్నదన్నారు. దళిత బంధు పార్టీలకతీతంగా ఇవ్వాలన్నారు. ఖేడ్ నియోజకవర్గ కార్యదర్శి శంకర్, కోశాధి కారి ప్రకాష్, మండలాధ్యక్షుడు అనుముల తుకారం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్కీముల ప్రయివేటీకరణ ఆపాలి

- స్కీం వర్కర్లందరినీ పర్మిట్ చేయాలి
- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా జిల్లా అంతటా ధర్నాలు, నిరసనలు చేపట్టారు. స్కీం వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ పలుచోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని.. లేనియెడల మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిర్వహించిన స్కీమ్ వర్కర్ల ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్‌హెచ్‌ఎం, ఐకేపీ వీవోఏలు, సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీంలో దేశవ్యాప్తంగా కోటి మంది, తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది గత 40 ఏండ్లుగా పనిచేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్కీంలను కిందిస్థాయి వరకు స్కీం వర్కర్లే సమర్థవంతంగా తీసుకెళ్తున్నారని.. కానీ వారిని మాత్రం ప్రభుత్వాలు విస్మరించడం సరికాదన్నారు. అతి తక్కువ వేతనంతో అనేక రకాల పనులు చేస్తున్న వారిని రెగ్యులర్ చేయడం లేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీంలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. బడ్జెట్లో వారి నిధుల్లో 60 శాతానికి తగ్గించిందన్నారు. స్కీములను స్వచ్ఛంద సంస్థలకు, ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వారందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్ అందరికీ పదివేల రూపాయల పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని.. ప్రభుత్వాలు మెడలు వంచి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, సాయిలు నాయకులు సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. యాదగిరి ఎం.నగేష్ వివిధ రంగాల నాయకులు శశికళ, వీరమణి, ఉమా, రజిత, కవిత, రాణి, కాంతమ్మ, లక్ష్మీ, మరియు స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

జిన్నారం : సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జిన్నారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి, ఆశా, వివోఏ స్కీమ్ వర్కర్ల సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నదన్నారు. స్కీం వర్కర్లకు కేంద్రం బడ్జెట్ తగ్గిస్తున్నదని.. వచ్చే బడ్జెట్లో బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్‌కు వినతి పత్రా న్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, నాయకులు శ్రీధర్‌రావు, అంగన్వాడీ, ఆశా, వీవోఏల మండల నాయకులు చంద్రశేఖర్, నీలవేణి, రాధిక, బాలమణి, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కంది : స్కీం వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని.. వారికి కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్కీమ్ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీంలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల జిల్లా అధ్యక్షులు ఎం నగేష్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జమున, ఆశా వర్కర్ల నాయ కురాలు మనీల, స్కీమ్ వర్కర్లు వజ్ర మాల సునీత విజయ లక్ష్మి కృష్ణవేణి రేణుక శోభ ఉమారాణి కాంతమ్మ లక్ష్మీ వీరేశం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీముల రక్షణ కోసం, స్కీమ్ వర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసు కోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నాయిని నరసిం హారెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఉప తహసీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించ కుండా ప్రభుత్వాలు నిర్ల క్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి స్కీం వర్కర్లందరినీ పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.నాయకులు జార్జ్, సరళ, నవనీత, ఇందిరా, పద్మావతి, సంతోష పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ ఎస్ బాబురావు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన పరిధిలోని సమస్యలు పరిష్కా రం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. స్కీం వర్కర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. సీఐటీయూ శ్రేణులు రాజయ్య, వెంకయ్య సంజీవులు, అనంతయ్య, మధుకర్, రమేష్, కిషన్, అరవింద్ తదితరులు ఉన్నారు.

పుల్కల్ : పుల్కల్ తహసీల్దార్ కార్యాలయం ముందు స్కీం వర్కర్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ కృష్ణ మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో స్కీం వర్కర్లు గత 40 ఏండ్లుగా.. ఎన్నో సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను మారుమూల గ్రామాలకు తీసుకెళ్తున్నారన్నారు. అలాంటి వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. గీత, మమత, విమల, పోచమ్మ వీరమని, హేమలత, సంతోష తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్కీమ్ వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి.. తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్కీం వర్కర్స్ పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి సరైనది కాదన్నారు. తక్షణమే 26వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల నాయకులు అనురాధ, షాహిదా, నాగమ్మ, నిర్మల, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించి వారిని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని సీఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద స్కీమ్ వర్కలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కు స్కీం వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తు న్నదన్నారు. స్కీం పథకాల ప్రయివేటీకరణ వెంటనే ఆపాల న్నారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు అంజమ్మ, యాదమ్మ, భూమామ్మ, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : ఖేడ్ ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నప్పటికీ వారిని చట్ట పరిధిలోకి తీసుకురావడానికి కేంద్రం నిరాకరించడం సరికాదన్నారు. స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశ వర్కర్స్ నాగేశ్వరి ఎలీషా వీణకుమారి, సరూప, ప్రమీల, సుశీల, సువర్ణ పాల్గొన్నారు.

ఝరాసంగం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీముల రక్షణ, స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి చంద్రన్న అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశ అంగన్వాడి టీచర్లతో ధర్నా చేపట్టి స్థానిక డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసరాల ధరలకు అనుగుణంగా స్కీం వర్కర్లకు కనీస వేతనాలు 26,000 పెంచాలన్నారు. ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



















గిరిజనుల సంక్షేమానికి కృషి

- మంత్రి హరీశ్‌రావు
- మోతీమాత ఆలయంలో మొక్కు చెల్లింపు



నవతెలంగాణ-జహీరాబాద్

గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలంలోని మోతీ మాత జాతరకు శుక్రవారం మంత్రి పాల్గొని మొక్కు చెల్లించు కున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ.. గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకు వచ్చి సంక్షేమ పథకాలు.. గతంలో ఏ ప్రభుత్వం కూడా తీసుకు రాలేదన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద రెండో గిరిజన జాతర.. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న మొగుడం పల్లి మండలంలో జరుగుతున్నదన్నారు. జాతర కార్యక్ర మాలు అన్నింటిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుం దన్నారు. ఎంపీ బీ.బీ పాటిల్ ఎమ్మెల్యే మాణిక్ రావులు మాట్లా డుతూ.. తల్లి దీవెనలతో జహీరాబాద్ నియోజకవర్గం ప్రశాంతంగా ఉండి పంటలు బాగా పండి రైతులందరూ సంతోషంగా ఉండాలన్నారు. బంజార వాసుల ఆరాధ్య దైవం మోతిమాత ప్రాచుర్యతను సమాజంలో మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ప్రణాళిక సదుపాయాల కమిటీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్, నారాయణఖేడ్, ఆందోల్ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, క్రాంతి కిరణ్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ రామ్ షెట్టి చౌహాన్, జనరల్ సెక్రటరీ దేవదాస్ జాదవ్, కిషన్ పవర్, మూర్తి రామ్, రఘు ,హీరో, బన్సీలాల్ చౌహాన్, వకీల్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ





నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ అభిషేట్టి రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి మురళి, సంగం శేఖర్ గౌడ్, లక్ష్మణ్, బాలకృష్ణ, మహమ్మద్ హుస్సేన్ ఎండి ఫయాజ్ షరీఫ్ గోపాల్, వివిధ గ్రామాల మహిళలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

59 జీ.వో ప్రకారం సర్టిఫికేట్లు పంపిణీ..

మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గల లబ్దిదారులకు మండల ప్రజా ప్రతినిధులతో కలిసి 59 జీవో ప్రకారం సర్టిఫికె ట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మరి కొంతమందికి త్వరలోనే సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. తహసీల్దార్ సుజాత, జెడ్పీటీసీ కుమా ర్‌గౌడ్, దోమడుగు సర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్, నాయకులు మురళి, వార్డు సభ్యులు సంఘం శేఖర్‌గౌడ్, లక్ష్మణ్, బాల కృష్ణ,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఫయాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

గీతమ్‌లో అంతర్జాతీయ చిరుధాన్యాల ఉత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

చిరుధాన్యాలు (మిల్లెట్స్) పై అవగాహన, వాటి ఉత్పత్తి - వినియోగాలను పెంపొందించే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి, భారత ప్రభుత్వాలు 2023ని 'చిరుధాన్యాల ఏడాది'గా ప్రకటించాయని.. ఈనెల 25న ఆ వేడుకలను గీతమ్‌లో ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె.ఉమామహేశ్వరి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. మనదేశంలో శతాబ్దాలుగా చిరుధాన్యాలను ఆహారంలో అంతర్భాగంగా వినియోగిస్తున్నామని, వాటివల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. మిల్లెట్లపై అవగాహనతో పాటు వినియోగాన్ని కూడా పెంపొందించే లక్ష్యంతో తాము ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరా బాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సీవీ రత్నవతి బీ ఐసీఎంఆర్ - ఎన్ఎన్లోని రసాయన శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.అనంతన్, ఐఐఎంఆర్లోని న్యూట్రి హబ్ ముఖ్య శాస్త్రవేత్త, కార్యనిర్వహణాధికారి డాక్టర్ బి.దయాకర్‌రావు, వికాస బోర్డు డైరెక్టర్ డాక్టర్ బూదురు సలోమీ యేసుదాసులు పాల్గొని, వారికున్న అపారజ్ఞానం, పరిశోధనా నుభవాలతో పాటు మిలెట్ల వ్యాపారంపై పెట్టుబడిపెట్టే మార్గాలను కూడా వివరిస్తారన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, వివిధ రకాల వైవిధ్యం, పోషకాహార నాణ్యత, ఆరోగ్య ప్రయోజనాలు, వాటిని వినియోగించే విధానాల వంటి అంశాలపై గోడపత్రికల పోటీ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు . ఉత్తమంగా రూపకల్పన చేసిన తొలి పది పోస్టర్లను ప్రదర్శనకు ఎంపిక చేసి, వాటిలో అత్యుత్తమమైన మూడు పోస్టర్లకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు. తొలి ఐదు పోస్టర్ల రూపకర్తలకు వక్తృత్వ పోటీకి అర్హత లభిస్తుందని తెలిపారు . అలాగే ఆయా అంశాలపై ఆన్లైన్ వ్యాసరచన పోటీలను కూడా నిర్వహిస్తున్నామని, పీడీఎఫ్ ఫార్మాట్లో వాటిని పంపవచ్చన్నారు . విద్యార్థులు, అధ్యాపకులకు చిరుధాన్యాల ద్వారా వినూత్న ఆహార తయారీ పోటీని కూడా నిర్వహించనున్నట్టు డాక్టర్ ఉమ తెలియజేశారు. ఆసక్తిగల వారు తమ పేర్లను ఈనెల 21 వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 99495 00753 లేదా 95815 98698 లను సంప్రదించాలని సూచించారు.

ల్యాండ్ పూలింగ్ పేరుతో గుంజుకోవడం సరికాదు

- పేదల, దళితుల భూములను వారికే ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల, దళితుల భూములను బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వం గుంజుకుంటున్నదని.. దీనిని తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి కేకే భవన్‌లో జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పటాన్చెరువు, కంది, సంగారెడ్డి, కొండాపూర్, మునిపల్లి, జహీరాబాద్ మండలాల్లో పేదల, దళితుల భూములను గుంజుకొని ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సింది పోయి ప్రభుత్వమే వ్యాపారం చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తానన్న ప్రభుత్వం నేడు దళితుల వద్ద ఉన్న అసైన్మెంట్ భూములను లాగేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం చట్టం అతిక్రమించి కార్యక్రమం చేయటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ కార్యక్రమం ఉప సహరించుకొని పేదలకు, దళితులకు భూములు ఇవ్వాలన్నారు. మిగిలిన భూములు పేదలకు పంపిణీ చేయాలని లేదా డబుల్ బెడ్ రూమ్ లకు కేటాయించాలన్నారు. దీన్ని ఆపకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి. యాదవ రెడ్డి, యం. యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ నిర్మాణం పనుల పరిశీలన



నవతెలంగాణ-చేగుంట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలోనే అర్హులైన లబ్దిదారులకు అందజేస్తామని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రం సీఎంఆర్ కాలనీ 330 సర్వే నెంబర్లో 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మిస్తున్నారు. శుక్రవారం అధికారులతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం పనుల విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ పనులను సాధ్యమైనంత వరకు పూర్తి చేయాలని, ఎలక్ట్రిషన్, మిగతా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నందున, వాటిని త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ సత్యనారాయణ, డీఈ నరసింహులు, ఎంపీడీవో ఆనందమేరి, ఎంఈఓ బుచ్చ నాయక్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, ఏఈ భాను ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శి రాణి, సిబ్బంది లింగం, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి



ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్

నవతెలంగాణ -పాపన్నపేట

అత్యవసర వాహనాల నిర్వహణ విషయంలో సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి జిల్లా అత్యవసర విభాగాల ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన పాపన్నపేటలో టేక్మాల్, పాపన్నపేటకు సంబంధించిన వాహనాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బాధితులు అత్యవసర పరిస్థితిలోనే 108కు ఫోన్ చేస్తారని అలాంటి సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాపన్నపేట, టేక్మాల్ మండలాల 108 వాహనాల నిర్వహణ పట్ల ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఈఎం ఈ మహేష్ కుమార్ పైలెట్లు చాంద్ పాషా, చంద్రమోహన్, ఇఎంటిలు ఆశయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండలంకు భీమ్రావుపల్లి గ్రామం విలీనం



నవతెలంగాణ-చేగుంట

నూతనంగా ఏర్పడ్డ నార్సింగ్ మండలంలో ఉన్న భీమ్రావుపల్లి గ్రామాన్ని చేగుంట మండలంలో విలీనం చేయాలని, గత ఆరు నెలలుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, వినతి పత్రాలు విన్నవించుకోగా, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో చేగుంట మండలంలో భీమ్రావుపల్లి గ్రామాన్ని విలీనం చేశారు. గ్రామ సర్పంచ్ కాపు ఎల్లమ్మ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

యాసంగి పంటల పరిశీలన



నవతెలంగాణ-రేగోడు

మండలంలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జావిద్ యాసంగి పంటలైన జొన్న, ఉల్లిగడ్డ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమయంలో జొన్న పంటకు క్లోరంత్ర నీలి ప్రోల్ పురుగు ఆశించడం జరుగుతుందని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సునీల్ రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ పంటలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-చేగుంట

వ్యవసాయం పంటలు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు క్షేత్ర పర్యటన వరి నాట్లు వేసే పొలం దగ్గరికి తీసుకువెళ్లి రైతు అనుమతితో విద్యార్థులకు వరి నాట్లు వేయడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు. దీనివలన విద్యార్థులు స్వయంగా నాటు వేసి విద్యార్థులు మంచి అనుభూతి పొందారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

మండల కేంద్రంలోని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలను జరిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు మాట్లాడుతూ బడుగు బలహీన ప్రజల కోసం అహర్నిశలు నిరంతరం పనిచేస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి యొక్క 53వ పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సర్పంచులు పూలపల్లి యాదగిరి, దయానంద్ యాదవ్, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, నాయకులు రవీందర్, పవన్ గౌడ్, శ్రీనివాస్, నరేష్, కష్ణగౌడ్, నాగరాజు. గంగమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పథకాలపై బడ్జెట్ పెంచాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ



నవతెలంగాణ-కౌడిపల్లి

కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ,26 వేలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కౌడిపల్లి తహశీల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్ర రాష్ట్రం ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని, ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప, లక్ష్మి సునీత తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల మంచినీటి సమస్యను తీర్చిన లక్ష్మీ నగర్ కాలనీవాసులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గత కొంతకాలంగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు శుక్రవారం ముందుకు వచ్చారు. విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చేంతవరకు ప్రతిరోజు విద్యార్థులకు సరిపడు త్రాగు నీటిని అందిస్తామని పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థులకు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. మంచినీటి సమస్యలు తీర్చేందుకు ముందుకు వచ్చిన కాలనీవాసులను ఉపాధ్యాయులు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరేశం, ఉపాధ్యాయులు సామ్య నాయక్, పూర్ణచందర్, లక్ష్మీనారాయణ, లక్ష్మీ నగర్ కాలనీవాసులు ఎస్ వెంకటేశం, మురళి, కృష్ణ, నర్సింలు శ్రీనివాస్, సిహెచ్ నాగేష్ షఫియుద్దీన్, రాధాకృష్ణ, హనుమంతు, వీరేశం, జీవన్ ఉన్నారు

టీఎస్ యూటిఎఫ్ డైరీ క్యాలండర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కలెక్టరేట్ నందు మెదక్ జిల్లా విద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ డైరీ, మెదక్ జిల్లా క్యాలండర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగం పట్ల నిబద్ధత గల సంఘం టీఎస్ యుటిఎఫ్ అని కొనియాడారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు, పద్మారావు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భీంల, శేకర్, షకీర్ అలి, సుధాకర్, మెదక్ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, హవేలీ ఘనపూర్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కొల్చారం మండల కోశాధికారి బాబు, టెక్మల్ మండల బాధ్యులు రమేష్, సీనియర్ నాయకులు యేసయ్యా, గణేష్, మల్లేష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- స్కీంల ప్రైవేటీకరణ ఆపాలి
- స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి
- ఆర్డిఓ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహెందర్‌రెడ్డి









నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

స్కీం వర్కర్లందరిని కార్మికులుగా గుర్తించి స్కీంలకు బడ్జెట్ పెంచి బలప్రదం చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహెందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మనోహరాబాద్ మండలంలోని తహసిల్దార్ బిక్షపతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలైనా ఈ కాలంలో స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు.ఆయన వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా నేటికీ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యలపై సీఐటీయూ పోరాటం నిర్వహించగా పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాబోయే కాలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులందరూ ఐక్య పోరాటాల నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి అసిఫ్.సునీత ,స్వర్ణలత, ప్రమీల,ప్రేమలత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నర్సాపూర్ : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతున్నా స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యలపై నిరసనలు చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశనంటుతున్న ప్పటికీ స్కీమ్ వర్కర్ల వేతనాలు మాత్రం అంతంత మాత్రమేనన్నారు. ఆశా వర్కర్లు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు సంక్షేమ ఫలాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న లబ్దిదారులకు అందించడంలో స్కీం వర్కర్లు ఎంతో కీలకమన్నారు. స్కీం వర్కర్ల చేత. కేంద్ర ప్రభుత్వం పనులు చేయించుకోవడమే తప్ప వారిని చట్ట పరిధిలోకి తీసుకోకుండా, స్కీములను నిర్వీర్యం చేసే అనేక నిర్ణయాలు తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధిహామీ సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీములు దేశంలో పనిచేస్తున్నాయన్నారు. ఒక కోటికి పైగా ఉన్న వర్కర్లు 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ఇందులో అత్యధికంగా మహిళలు , బలహీన వర్గాలకు చెందినవారు ఉన్నారని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అనేకపోరాటలు నిర్వహించిందన్నారు. ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని , కనీస వేతనం ఇవ్వాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని , స్కీమ్ల ప్రవేటికరణ ఆపాలని తీర్మానం చేసిన నేటికీ అమలు చేయడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కీమ్ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఐసీడీఎస్ , ఎన్ హెచ్ ఎం స్కీములు ప్రవేటికరణ అపాలన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాలలో వివిధ రకాల స్కీమ్ లో పనిచేస్తున్న వర్కర్లకు ఒకే రకమైన సర్వీస్ రూల్స్ ఉండాలని , 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో ఉద్యమాలు చెపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు అన్నపూర్ణ, నాగరాణి, మంజుల, రేణుక, పద్మ, జ్యోతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్ : కేంద్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మహేష్‌కు స్కీం వర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ స్కీం వర్కర్లపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లకు కేటాయించే బడ్జెట్లో లోటు బడ్జెట్లో కేటాయిస్తూ స్కీం నిర్వహణకు ఖర్చులు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం లాంటి కార్మికులకు వేతనంలో కోతల విధిస్తూ స్కీం నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూస్తుందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని స్కీం వర్కర్లను తొలగిస్తే ఉద్యమాలు పుట్టుకొస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మంజుల, మంగ, కవిత, భారతి, జ్యోతి, రజిని పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం : స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీరజ, మంజుల, రిబ్కా, పార్వతి, సునీత, సుమిత్ర, కవిత, లక్ష్మీ, మమత, మేఘమాల, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ప్రజల సేవకురాలుగా పని చేస్తా

- జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి







నవతెలంగాణ-పాపన్నపేట

నియోజకవర్గ ప్రజల రుణం తాము జన్మజన్మలకు తీర్చుకోలేనిదని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెల్లడించారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి గ్రామ గ్రామాన స్వాగతం పలుకుతూ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎక్కడికి వెళ్లినా తన మీద ఎన లేని అభిమానం చూపుతున్న ప్రజలు కార్యకర్తల అభిమానాన్ని చూసి సంతోషమైన ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏడుపాయలకు చేరుకోగానే ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలా గౌడ్ ఆలయ ఈవో సారా శ్రీనివాస్ ఆలయ సిబ్బంది ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజ నిర్వహించారు. కాగానే ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అక్కడి నుంచి నేరుగా ఏడుపాయల కమాన్ వద్దకు చేరుకున్నారు. మెదక్ జిల్లా బిఆర్ఎస్వీ కార్యకర్తలు క్రేన్ సహాయంతో గజమాలను వేసి, సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సైతం విద్యార్థులతో కలిసి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ కుమ్మరి జగన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్ సర్పంచులు గురుమూర్తి గౌడ్, మరి లింగారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్రాములు, నవీన్, ప్రవంతి శ్రీనివాస్, మల్లేశం, శ్రీకాంత్ ఎంపీటీసీ సభ్యులు కుబేరుడు వసంత శ్రీనివాస్ రెడ్డి, రాములు, సరస్వతి వెంకటేశం, మైనార్టీ సెల్ మండల నాయకులు బాబర్ పటేల్, సీనియర్ నాయకులు బాబా గౌడ్ ఆంటోనీ సాయి రెడ్డి దుర్గయ్య, ధర్మకర్తలు వెంకటేశం కిషన్ సాయిలు మనోహర్ యాదయ్య శ్రీనివాసరావు మోహన్ రావు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిజాంపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆ భగవంతుని కృప కటాక్షం వలన ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పునీత్ రెడ్డి, మండలసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు అమర సేనా రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, అందే కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీ నరసింహులు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, రంజిత్ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ముస్తఫా, కో ఆప్షన్ నెంబర్ గౌస్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు , పిఎసిఎస్ డైరెక్టర్లు వివిధ గ్రామాల కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై కార్యకర్తల సమక్షంలో జన్మదినాన్ని జరుపుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,మెదక్ ఆర్డీవో సాయిరాం, జడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, ఏపీఓ రాజకుమార్ ,జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మెదక్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, వైస్ ఎంపీపీ గొల్ల రాధాకష్ణ యాదవ్, ఎంపీటీసీలు జ్యోతి సిద్ధి రెడ్డి, అర్చన శ్రీనివాస్, మంగ నాయక్, రాజయ్య ప్రవీణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సర్పంచులు సవిత శ్రీకాంత్, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మంద శ్రీహరి, రేణుక రమేష్, పేమెలి, సరిత సాయ గౌడ్, యశోద రంజా, లింగం, పద్మ వెంకట్, సంధ్యారాణి సాయిలు, అనురాధ కష్ణమూర్తి, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోయిని రాజు, మేకల సాయిలు, రామచంద్ర రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాలేద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పురాతన దేవాలయాల నిర్మించడమే తన లక్ష్యం

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల కేంద్రమైన కౌడిపల్లిలోని పురాతన గ్రామ దేవతల ఆలయ పునర్ నిర్మానించడానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషి చేయడం గొప్ప విషయమని మాధవానంద సరస్వతి స్వామి అభినందించారు. పురాతన దేవాలయాలు కాపాడుకోవడంతో పాటు నిత్య పూజలు చేయడం సంతోషకరంగా భావించాలన్నారు. పునర్ నవీకరణ కార్యక్రమం ఆదర్శనీయంగా జరిపించడం అదృష్టంగా భావించాలన్నారు. పునర్ నిర్మించడం వల్ల మానసిక పరిశుద్ధత కలిగి ప్రపంచమంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ కౌడిపల్లి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. గ్రామంలో ప్రజలు కోరుకునే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అనంతరం కౌడిపల్లిలో నిర్మించే 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కు రూ. 10 కోట్ల 50 లక్షలతో ప్రజలకు వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. ఆస్పత్రి నిర్మాణం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైద్యం కోసం అందుబాటులోకి తేవాలని తెలిపారు. ప్రజలంతా కలిసికట్టుగా ఉండి పని చేసినప్పుడే మండలం అభివద్ధి చెందుతుందన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న పెద్దమ్మ గుడి నిర్మాణంలో మాధవానంద స్వామి పరిశీలించి సూచనలు చేశారు. ఆస్పత్రి భవనంతో పాటు కౌడిపల్లిలోని పునర్నిర్మించే దేవాలయాల స్థలాలను మాధవానంద స్వామి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, డిఎంహెచ్ఓ చందు నాయక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా, ఈఈ రవీందర్ రెడ్డి, ఏఈరాంబాబు, కౌడిపల్లి ఎంపిటిసి మంజుల శివాంజనేయులు, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ చిన్న చిన్నంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాగౌడ్, అమర్ సింగ్, ఎల్లం, కుర్మశేకులు, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో శుక్రవారం సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేష్, నాయకులు మైపాల్ రెడ్డి, సేనాధిపతి పంబల బిక్షపతి తదితరులు ఉన్నారు.

లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

- గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



పరిశ్రమలకు తీసుకున్న భూముల బాధితులకు ప్రభుత్వం నుంచి కేటాయించిన ఇంటి ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి సూచించారు. మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటు కోసం సుమారు 8 వందల ఎకరాల భూమిని రైతుల నుంచి తీసుకుంది. అదే సమయంలో 51 ఎకరాలలో భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలను కేటాయించేందుకు వదిలారు. అందులో భూములు కోల్పోయిన రైతులకు ఇంటి ప్లాట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 9న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం ఉన్నట్టు గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి తెలిపారు. రైతులకు, అబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని టీఎస్ఐఐసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్, టీఎస్ఐఐసి ప్రతినిధులు, తహశీల్దార్ భిక్షపతి, నాయకులు పురం రవిముదిరాజ్, నరాల పెంటయ్య, కత్తుల వెంకటేష్, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మీనర్సింలు, కార్యదర్శి స్వామిగౌడ్‌లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆకలి కేకల నిరసన నిద్ర

- సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి
- ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి
- హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆకలి కేకల నిరసన నిద్ర ఎస్ఎఫ్ఐ బాధ్యులు జగన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా హాస్టల్ సమస్యలు పేరుకు పోయాయన్నారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు కూడా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు రాలేని పరిస్థితి ఉందని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం హాస్టల్ నిర్వహణ జరగడం లేదన్నారు. జిల్లాలో ఇంఛార్జి హాస్టల్ వార్డెన్లు ఉండటం వల్ల విద్యార్థుల సమస్యలు ఎక్కడేసిన గొంగడి అక్కడే వేసినట్లు సమస్యలు ఉండిపోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు వారి సీట్లకే పరిమితమవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, నాయకులు సందీప్, దుర్గేష్ , సంతోష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.





సమయపాలన పాటించని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ సొమ్ముతో ఉద్యోగాలు చేసే ప్రభుత్వ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతున్న ఘటన మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 'నవతెలంగాణ' కంటపడింది. ఉదయం 11 గంటలు దాటినా మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది విధులకు హాజరు కాలేదు. ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు తమకు ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతున్నారని ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో ఉద్యోగాలు చేసే ఉద్యోగస్తులు ప్రభుత్వం కార్యాలయాలకు ఉదయం 10:30కు రావాల్సి ఉండగా ఉద్యోగస్తులు తమకు ఇష్టం వచ్చినట్లు వస్తుండడంతో తహసిల్దార్ కార్యాలయానికి పనులపై వచ్చే రైతులు ప్రజలు గంటలు గంటలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. సమయపాలన పాటించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతులు కోరుతున్నారు

నేడు మండల స్థాయి ఆంగ్ల మాధ్యమ పోటీలు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల స్థాయి ఆంగ్ల మాధ్యమ పోటిలను మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించనున్నట్లు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల కన్వీనర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని చేబర్తి, పాములపర్తి, దామరకుంట, మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాల మర్కుక్, అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8,9,10 తరగతులు చదివే విద్యార్థులకు ఇంగ్లీష్‌లో వ్యాసాలు, గ్రామర్, స్టోరీలపై పోటీలు నిర్వహిస్తున్నమన్నారు. విద్యార్థులకు ఈ పోటీలను ఉ.10 గం నుంచి మ.1 గంట వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ సుగుణాకర్, ఈఎల్ టీ కో కన్వీనర్ యాదగిరి, తదితరులు హజరు కానున్నట్లు తెలిపారు.

గొల్ల నిరోషాకు రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా డీడీ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

గొర్రెల పెంపకందారు గొల్ల మహిపాల్ ప్రమాద వశాత్తు మరణించినందున అతని భార్యకు రూ.లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా డీడీని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ఆందోల్ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ సమక్షంలో శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో అందజేశారు. ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండలంలోని కుశ్నూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొల్ల మహిపాల్ ప్రమాదవశాత్తు మరణించాడు. అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో పశుసంవర్ధకశాఖ ద్వారా గొర్రెల పెంపకం దారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవించినట్లు అధ్యక్షులు శ్రీహరి యాదవ్ తెలిపారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారులు డాక్టర్ వసంతకుమారి, ఐసీడీపీ ఏడీ జితేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు నవాబుగారి భూమయ్య కురుమ, గండి మల్లేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మృతదేహంతో ఆందోళన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమకుల గ్రామానికి చెందిన ఏటి హరికృష్ణ మతికి కారణమైన కవ్వం అనిల్ ఇంటిముందు మృతదేహన్ని ఉంచి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆందోళన చేశారు. యాక్సిడెంట్ జరిగిన సమయంలో మృతుడు హరికష్ణ కుటుంబానికి న్యాయం చేస్తామంటూ పాలమాకుల గ్రామ ప్రజలందరి ముందు అనిల్ కుటుంబ సభ్యులు వాగ్దానం చేసి, ఇప్పుడు ఇంటికి తాళాలు వేసి పరారు కావడం పట్ల గ్రామ ప్రజలు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు ఏటి హరికృష్ణ మృతి పట్ల అతని భార్య కూతురు, కొడుకు రోడ్డున పడ్డారని వాపోయారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ప్రమాదానికి కారణమైన అనిల్ ఇంటి ముందు నుంచి మృత దేహన్ని తరలించేది లేదన్నారు. మృత దేహన్ని అనిల్ ఇంటిముందు ఉంచి నిరసనకు దిగారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు హరికృష్ణ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎంపీటీసీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ ఎంపీటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి మర్కుక్‌లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్, మర్కుక్ మాజీ ఎంపీటీసి సాయిరెడ్డి గీతారాంరెడ్డి, భావన నంద పూర్ మాజీ సర్పంచ్ కానమైన లావణ్య కర్ణాకర్‌లు శంకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, కేక్ ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని సింగ్, సంజీవరెడ్డి తదితరులున్నారు.


కేసీఆర్ స్కూల్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-దుబ్బాక

పట్టణ కేంద్రంలో ఆధునాతన హంగులతో నిర్మించిన కేసీఆర్ స్కూల్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల)ను "దుబ్బాక ఎడ్యుకేషనల్ హబ్" గా తీర్చిదిద్దాలని దుబ్బాక డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ కోరారు. శుక్రవారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ స్కూల్ పక్కనున్న పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయాలను దుబ్బాక ఏరియా ఆసుపత్రి దగ్గర నూతనంగా నిర్మిస్తున్న (ఐఓసీ) ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లలోకి తరలించాలన్నారు. ఆ మూడు కార్యాలయాలతో పాటు వాటి స్థలాన్ని కేసీఆర్ పాఠశాలకు కేటాయించి ఒక అద్భుతమైన ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు పీజీ కళాశాల మంజూరు పట్ల హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. అలాగే సాంకేతిక విద్యావసరం కోసం పాలిటెక్నిక్ కళాశాలను దుబ్బాకకు మంజూరు చేయాలన్నారు. అద్దె ఇంట్లో కొనసాగిస్తున్న ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గహాన్ని కేసీఆర్ స్కూల్ లోకి మార్చాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలన్నీ ఒకే చోట ఏర్పాటు చేసి దుబ్బాక ఎడ్యుకేషనల్ హబ్‌గా కేసీఆర్ స్కూల్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిడిఎఫ్ కార్యవర్గ సభ్యులు మర్గల రాజేష్, చారి, నీలకంఠ సమాజం అధ్యక్షుడు మర్గల సత్యానందం, ఎల్లారం చంద్రశేఖర్ ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సంతోష్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మెదక్ పట్టణ కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అభిమానుల మధ్య ఘనంగా నిర్వహిం చారు. ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా నాయకులు ఆలేటి సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం సాగిస్తూ ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుని రాజకీయ రంగంలో ఒక ప్రత్యేక స్థానంతో ప్రజల మన్నన పొందిన పద్మక్క నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జీవన ఎరువులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్ : జీవన ఎరువులు(పి యస్.బి.) ఫాస్పరస్ సాలిబుల్ బ్యాక్టీరియా వాడకం పైన రైతులకు సాంకేతిక సలహాలు ఇచ్చినట్లు గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ రైతు సంగారి రవీందర్, పోలంలో జీవన ఎరువుల, వాడకంపైన, సాంకేతిక సలహాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. భూముల్లో లభ్యం కాని రూపంలో ఉన్న భాస్వరాన్ని, ఈ పి.యస్.బి, బ్యాక్టీరియా జాతులు లభ్యత రూపంలోకి మార్చి మొక్కలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా (పి.యస్.బి.)ఒక ప్యాకేటు రెండు కేజీలు లేదా ఒక లీటరు, ఒకఎకరానికి, చొప్పున వాడితే హెక్టారుకు ఒక బ్యాగు డి.ఎ.పి.వినియోగాన్ని ఆదా చేసుకోవాలన్నారు. దీని వాడకం ద్వారా నాణ్యమైన పంట దిగుబడి, చీడపీడల బారి నుండి పంటను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ నర్సింలు, మహిళ రైతులు, పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం స్కీమ్‌ల ప్రైవేటీకరణ ఆపాలి







నవతెలంగాణ-గజ్వేల్: కేంద్ర ప్రభుత్వం స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం స్కీముల ప్రైవేటీకరణ ఆపకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న ఐసీడీఎస్, ఎన్‌హెచ్‌ఆర్‌ఎం, మధ్యాహ్న భోజనం, ఎన్.ఆర్. ఈజీఎస్ తదితర స్కీములు ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లను కార్మికుల గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు సెలవులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యసందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి అధికారులకు వినతి పత్రం అందించారు.

నవతెలంగాణ-తొగుట: అచ్చె దిన్ పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 8 సంవత్సరాలలో దేశంలో ఉన్న స్కీంలను, స్కీం వర్కర్లను పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.గోపాల స్వామివిమర్శించారు. శుక్రవారం సీఐటీయూ ఆలిండియా పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ, ఆశా కార్మికులతో కలిసి శుక్రవారం ధర్నా నిర్వ హించారు. అనంతరం తహశీల్దార్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామీ ఇలా 72 స్కీంలు దేశ వ్యాప్తంగా పని చేస్తున్నాయన్నారు. గతంలో దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్లు, సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిస్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఆ పోరాటాల ఫలితంగా 2013లో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీముల ప్రైవేటికారణ ఆపాలని తీర్మానం చేశారని గుర్తు చేశారు. తీర్మానం చేసి 8 సంవత్సరాలు దాటినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతున్న ప్రభుత్వం స్కీం వర్కర్ల వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. అధిక పని భారాన్ని పెంచుతున్నట్లు వాటికి అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక రంగాలలో విపరీతంగా పని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఇప్పటికైనా కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనిత, మాధవి, లక్ష్మీ, ఆశా కార్యకర్తలు ప్రవీణ, స్వరూప, లక్ష్మీ, కవిత తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-వర్గల్: ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న ఐసీడీఎస్, ఎన్ హెచ్ ఆర్ ఎం, తదితర స్కీముల ప్రైవేటీకరణ ఆపాలని అందులో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఆశా వర్కర్లు గుర్తించాలని కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలని, ఆరోగ్య బీమా, పీఎఫ్, సెలవులు సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45వ ఇంటర్నేషనల్ లేబర్ కాంగ్రెస్ ఐఎల్ఓ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఆశ, అంగన్వాడి ఉద్యోగులపై వేధింపులు ఆపాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో కన్నా బడ్జెట్లో 40% తగ్గించి పేదలకు అందించే సంక్షేమ పథకాలకు కోత పెడుతూ, ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సాక్షర భారత్, ఐకెపీసీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇలా దేశవ్యాప్తంగా ఉన్న 72 రకాల స్కీం లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరించే యోచనలో ఉందని, ఈ ఆలోచనను వెంటనే మానుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 72 రకాల స్కీమ్ లకు బడ్జెట్ ను తగ్గించడమే కాకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలు చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. దీన్ని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ఎండి.సలీంమియాకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు జి పద్మ, అంగన్ వాడిలు, ఆశాలు, వివిధ రంగాల కార్మికులు విజయ, మంజుల, బాలలక్ష్మి, స్వరూప, పుష్పలత, శ్యామల, భాగ్యలక్ష్మి, చంద్రకళ, సంతోష, పలు గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. స్కీంల ప్రైవేటీకరణ ఆపి బడ్జెట్ ను పెంచి బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్కీం వర్కర్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్ర, రాష్ట్రం ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఎన్ హెచ్ ఎం లో వివిధ స్కీములు ఐకెపి వివో ఏలు సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీములు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయన్నారు. స్కీం వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, కవిత, లక్ష్మి, జ్యోతి, రమ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు: కేంద్ర ప్రభుత్వం స్కీమ్‌ంల ప్రైవేటీకరణ ఆపాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ములుగు మండలం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలు కార్మికులను ఇబ్బందులకు నెట్టివేస్తున్నాయన్నారు. వస్తున్న వేతనాలు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ స్కీం వర్కర్లను అనేక రకాల సంక్షేమ పథకాలకు, అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఆశ, అంగన్వాడి ఉద్యోగులపై వేధింపులు ఆపాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు స్వప్న, సుశీల, ఆశా వర్కర్లు అంజలి, లక్ష్మీ భారతి, లలిత, ధనలక్ష్మిని, అనిత, ప్రవీణ, అశ్విని, మంగా, రేణుక పాల్గొన్నారు.







అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీజేపీ, భజరంగ్‌దళ్‌ల దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-సిద్దిపేట

నిజాంబాద్ జిల్లాలోని కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించే మల్లికార్జునపై కొందరు బీజేపీ, విహెచ్‌పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని అరాచకాన్ని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొండాం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డిలు మాట్లాడుతూ అరాచక శక్తులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను అణిచివేయాలని డిమాండ్ చేశారు. అట్లాగే ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ సూర్యపై మతోన్మాదులు దాడి చేయడాన్ని ఖండించారు. సోషల్ మీడియాలో పోస్ట్ ఆధారంగా తీవ్ర పదజాలం వాడుతూ సూర్యపై మతోన్మాద గుండాలు దాడి చేశారని తెలిపారు. దాడి జరిగిందంటూ కేసు పెడితే సూర్యపైన పోలీసులు దాడి చేశారని పేర్కొన్నారు. హక్కులను కాపాడాల్సిన పోలీసులు న్యాయం కోసం వచ్చిన వారిపై నిర్బంధం ప్రయోగించడం సరైనది కాదని అన్నారు. పోలీసులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కరోళ్ల నవీన్, సంతోష్, సిద్ధు, అభిజిత్ పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రాత్రి నిద్ర



నవతెలంగాణ-కొండపాక

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కలెక్టర్ గేటు వద్ద రాత్రికి నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానికంగా అందుబాటులో లేని వార్డెన్‌లను సస్పెండ్ చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో పీజీ హాస్టళ్లను నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అమ్మాయిలు హాస్టల్‌లలో ఎంబీబీస్ డాక్టర్లతో మెడికల్ చెకప్ చేయించాలని హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం రాత్రి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిద్రపోయి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్ దాసరి ప్రశాంత్‌లు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రాత్రి నిద్ర అనే కార్యక్రమంలో భాగంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.



ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరిం చాలని కోరారు అనంతరం అక్కడ నిద్రిస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను త్రీటౌన్ సిఐ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి త్రీటౌన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, కొండం సంజీవ్, జి ల్లా సహాయ కార్యదర్శులు కర్రోళ్ళ నవీన్, నాచారం శేఖర్, నాయకులు సంతోష్, వీరేశ్, కౌశిక్, బన్నీ, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారం దిశగా 'నవ తెలంగాణ'

నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించిన సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి









నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

సమస్యలు పరిష్కార దిశగా 'నవ తెలంగాణ' ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటుందని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుడా క్యాంప్ కార్యాలయంలో 'నవతెలంగాణ' నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ఎత్తిచూపుతూ పరిష్కార దిశగా, మార్గదర్శకంగా ఉంటుందని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా 'నవతెలంగాణ' ముందుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏడీవీటీ ఇంచార్జి యాదగిరి, టౌన్ రిపోర్టర్ శ్రీను, రూరల్ రిపోర్టర్ రాజు, సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

నిరూపయోగంగా మండల వనరుల కేంద్రం

ఎస్.ఎస్.ఏ.నిధుల రూ.31 లక్షలతో నిర్మాణం
6 నెలలుగా వినియోగంలోకి తీసుకురాని వైనం



నవతెలంగాణ-మర్కుక్ : సిద్దిపేట జిల్లా, సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని, సీఎం వ్యవసాయ క్షేత్రం ఉన్న మర్కుక్ మండల వనరుల కేంద్రం రూ.31 లక్షలతో ఎస్,ఎస్,ఏ, నిధులతో నిర్మాణం చేపట్టారు. 27జూన్ 2022 రోజున రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్సీలు కూర రఘోత్తం రెడ్డి, వంటేరు యాదవ రెడ్డి,ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి లాంచనంగా ప్రారంభించారు. మండల వనరుల కేంద్రాన్ని ప్రారంభించి 6 నెలలు దాటుతున్నా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మర్కుక్, ములుగు, జగదేవపూర్ మండలాలకు ఒకే ఎంఈవో ఉండటంతో మండల వనరుల కేంద్రానికి పని ఉండి వెళ్లే ఉపాధ్యాయులు ములుగు, జగదేవపూర్‌కు వెళ్లాల్సి ఉంటుంది. మర్కుక్ మండలంలో మండల వనరుల కేంద్ర భవనం ఉన్నా వినియోగంలోకి తీసుకురాకపోవటంతో పక్క మండలాలైన ములుగు, జగదేవపూర్‌కు వెళ్ళాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మర్కుక్ మండల వనరుల కేంద్ర భవనంను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

నా రాముడు యాడున్నడో ఆడియో సాంగ్ రిలీజ్

యువత అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి
ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్ : యువత పట్టుదలతో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా పయనించాలని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఊషిగారి పరుశురాం రచించిన నా రాముడు యాడున్నడో ఆడియో సాంగ్‌ను ఎర్రవల్లిలోని సామూహిక పంక్షన్ హల్‌లో ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు, గ్రామ సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతితో కలసి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తనకు మక్కువ ఉన్న రంగంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా రాణించాలన్నారు. కథ, స్క్రీన్,ప్లే, డైరెక్టర్ పరుశురాంను అభినందించారు.ఉప సర్పంచ్ కనకయ్య, నాయకులు కిష్టారెడ్డి, గీసు మల్లేశం, ఆవులకాడి పరుశురాం,శ్రీశైలం, తదితరులున్నారు.

ఉపాధ్యాయునిపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-నంగునూరు : నిజామాబాద్ జిల్లా కోటగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మల్లిఖార్జున్‌పై మూక దాడిని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను నమ్మకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మల్లిఖార్జున్ విద్యార్థులకు బోధించడం జరిగిందన్నారు. ఇంత సాంకేతికంగా శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన ఈ సమాజంలో ఇలాంటి దాడులు హేయమైన చర్య అన్నారు. ఉపాధ్యాయుడికి క్షమాపణ చెప్పాలన్నారు. మూగ దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

డీఎస్ పెండింగ్ ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

పట్టాదారు పాస్ పుస్తకాల కోసం డిఎస్ పెండింగ్‌లో ఉన్న రైతులు సమీపంలోని మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మద్దూరు తహసీల్దార్ భూపతి కోరారు. మండలంలోని ధర్మారం గ్రామ శివారు లక్ష్మపల్లిలో డిఎస్ పెండింగ్‌పై రైతులతో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మపల్లిలో 20 మంది రైతుల డిఎస్ పెండింగ్ ఉన్నదని.. వారు డిఎస్ అప్రూవల్ కోసం మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబాన్ని శ్రీనివాస్ గౌడ్ పరామర్శ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని అప్పయ్య పల్లి గ్రామంలో దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్ మామ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారిని ఓదార్చి ప్రగఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా, అప్పాయిపల్లి సర్పంచ్ బొక్కల సుగుణ యాదగిరి, రైతుబంధు అధ్యక్షుడు స్వామి, బేగంపేట సర్పంచ్ ప్రవీణ్, ఎల్లల్ ఎంపీటీసీ వెంకటయ్య, ఉప్పరపల్లి సర్పంచ్ కొనింటి కలాలి, చిత్తారి గౌడ్, గోవిదాపూర్ సర్పంచ్ మల్లేశం గౌడ్, గువ్వలేగి సర్పంచ్ లత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దు గ్రామంలో దౌల్తాబాద్ దయాకర్ తదితరులు ఉన్నారు.

ఆటో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో గురువారం రాత్రి భారత్ ఆటో యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాటికొండ చక్రధర్, ఉపాధ్యక్షుడు కొంక వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా ఏళ్ల రజినీకాంత్, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాటికొండ చక్రధర్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 20 సంవత్సరాలు నుండి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆటో యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేద మందులతో దీర్ఘకాలిక రోగాలు దూరం

నవతెలంగాణ-కొండపాక



ఆయుర్వేద మందులు, యోగాసనాలు తదితర వాటితో దీర్ఘకాలిక రోగాలు దూరం అవుతాయని కొండపాక ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రజినీకంచెర్ల అన్నారు. మండలంలోని గిరాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు డాక్టర్ అవగాహన కల్పించారు. ఆయుర్వేద విధానంతో వ్యాధులు రాకుండా జాగ్రత్త పడడమే కాకుండా రోగాల బారిన పడమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని163 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, ఫార్మసిస్ట్ శివ సాయి ప్రసాద్, సంధ్య, రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీచర్ మల్లికార్జున్ పై దాడిని ఖండిస్తున్నాం..

నవతెలంగాణ-కొండపాక

ఆగస్టులో వినాయక చందా ఇవ్వనందుకే 4నెలల తర్వాత ఇప్పుడు.. సరస్వతిని టీచర్ కించపరిచాడని టీచర్ మల్లికార్జున్ పై బిజెపి, విశ్వహిందూ పరిషత్ అబద్ధపు ప్రచారం చేస్తున్నదని పీడీఎస్‌యూజిల్లా కమిటీ సభ్యుడు పవన్ మండిపడ్డారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హేతువాదుల పై నాస్తికుల పై బిజెపి, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ మూకలు హిందూ వ్యతిరేకులుగా ముద్ర వేస్తూ అరాచక దాడులు చేస్తున్నా రన్నారు. ఒకవేళ వారికి ఆ టీచర్ పై ఫిర్యాదు చేయాల నుకుంటే ఉన్నత అధికారులకు తెలియజేయాలి కానీ స్కూల్లోకి వెళ్లి దౌర్జన్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిం చారు. దేవుడి పై ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారికి ఉంటా యని, అది రాజ్యాంగము కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. విద్యాలయాల్లో మతోన్మాదుల ప్రమేయం సిగ్గు చేటని అన్నారు. తక్షణమే పోలీసు ఉన్నత అధికారులు చొరవ తీసుకుని సంఘటనలో పాల్గొన్న వారందరినీ గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకొని వారందరినీ రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.విద్య శాఖ అధికారులు విద్యా సంస్థల్లో లౌకిక విలువలను కాపాడాలని, రాజకీయ, మత సంఘాల ప్రమేయాన్ని నివారించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలి



నవతెలంగాణ-కొండపాక

ఉద్యోగుల హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గ్యాదర్ పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ ఖజానా శాఖ కార్యవర్గ సమావేశం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లోని ఖజానా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా ఏ పిలుపునిచ్చినా ఖజానా శాఖ ఉద్యోగులందరూ కూడా పెద్ద ఎత్తున హాజరై ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఖజానాశాఖ ఉద్యోగులు అత్యంత అద్భుతంగా పనిచేస్తున్నారని ఇలాగే పని చేసుకుంటూ వెళ్లాలని భవిష్యత్తులో ఇంకా అత్యద్భుతంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఉద్యోగస్తులకు ఏ అవసరాలు ఉన్నా పెన్షనర్లకు ఏ అవసరాలు ఉన్నా మొట్టమొదటిగా వచ్చేది ఖజానా శాఖ అని వారందరితో సక్రమంగా మాట్లాడుతూ వారు ఏ పనికి వచ్చినా కూడా పనిచేసి పంపియాల్సిన బాధ్యత అందరి మీద ఉంటుందన్నారు. ఉద్యోగస్తుల జీతాల చెల్లింపుల విషయం కానీ మిగతా చెల్లింపుల విషయంలో, ఉద్యోగుల కోసం పని చేస్తున్న ఏకైక శాఖ ఖజానా శాఖని తెలిపారు. మీరందరూ సక్రమంగా పనిచేస్తే ఉద్యోగులందరూ కూడా సంతోషంగా ఉంటారన్నారు. భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాకు ఖజానా శాఖ మంచి పేరు తీసుకుని రావాలన్నారు. కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి బాలరాజు, టీఎన్జీవో సిద్దిపేట జిల్లా సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ ఖజానా శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు సంపత్, కార్యదర్శి సత్య ప్రకాష్, కోశాధికారి వేల్పుల కాంత్, టీఎన్జీవోస్ గజ్వేల్ యూనిట్ అధ్యక్షులు లింగం,జిల్లా కార్యవర్గ సభ్యులు సలావుద్దీన్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధాకర్ మిగతా ఉమ్మడి జిల్లా మెదక్ జిల్లా నుంచి వివిధ ఉద్యోగులందరూ కూడా పాల్గొన్నారు.

యువత క్రీడల్లో యువత రాణించాలి

నవతెలంగాణ-గజ్వేల్

యువత క్రీడల్లో రాణించాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి అన్నారు. గజ్వేల్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించడం కోసం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. గజ్వేల్‌లో బ్రహ్మాండంగా క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా తెలంగాణ క్రికెట్



అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ హరిచంద్ర ప్రసాద్, కిరణ్, భాస్కర్, బీజేపీ నేతలు కుడిక్యాల రాములు, మనోహర్ యాదవ్, మహేష్,సాయి బాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌ను కులం పేరుతో దూషించిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ-గజ్వేల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి.. బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, వీహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. గొర్రెను గుడి దగ్గర బలిచ్చిన చందంగా.. బలవంతంగా టీచర్‌ను మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని.. బొట్టు పెట్టుకోవాలని వత్తిడి చేయడమే కాకుండా తీవ్రమైన పరుష పదజాలంతో దూషించడం దుర్మార్గమన్నారు. ఒక సైన్స్ టీచర్ మూఢత్వాలు ఎందుకు బోధిస్తాడని ప్రశ్నించారు. సైన్స్ మాత్రమే బోధిస్తాడని, సైన్స్ బోధించడం నేరం కాదన్నారు. ఓ టీచర్ నాస్తికుడిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. ఆచార్యదేవోభవ అని గౌరవించుకోవాల్సిన మన దేశంలో మతోన్మాదులు రౌడీయిజం చేసి ఎస్సీ టీచర్‌ను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఘటనలో పాల్గొన్న మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామలు, దోమల రాములు, గుర్రం పవిత్రం, విజయ్ కుమార్, బందెల సాయిలు, సంతోష్, నరసింహ, శ్రీనివాస్, ఆర్ నర్సింగరావు, బద్రి, వివిధ నాయకులు పాల్గొన్నారు.

నేటి మహా బూత్ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

నవతెలంగాణ-చేర్యాల

నేడు జనగామలో జరిగే మహాబూత్ సమ్మేళనంలో జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లాలో ఉన్న ఐదు మండలాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు, ఆపై స్థాయి నాయకులంతా తరలి వెళ్లాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓ గార్డెన్‌లో శుక్రవారం జనగామ నియోజకవర్గానికి సంబం ధించిన సిద్దిపేట జిల్లాలో ఉన్న ఐదు మండలాల శక్తి కేంద్రాలు, ఇన్చార్జులు, ఆపై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గానికి కొత్తగా గట్టు శ్రీకాంత్ రెడ్డిని పాలక్ రాష్ట్ర పార్టీ నియమించడం జరిగిందన్నారు. పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దేశమంత రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి జనగామ నియో



జకవర్గం కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ ప్రభారి హరిచంద్ర గౌడ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, శశిధర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమారాణి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి లక్ష్మి, అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, ఐదు మండలాల అధ్యక్షులు పాండు, వెంకట రెడ్డి, భాస్కర్ రెడ్డి, బిక్షపతి నాయక్, ఆర్మీసెల్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పలువురి పరామర్శ

నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కాసమొల్ల శేఖర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి మృతుని కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బెండె మధుతో కలిసి శుక్రవారం పరామర్శించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారికి మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సాయం సైతం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి శేఖర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, అశోక్, తదితరులు ఉన్నారు.



ఫ్లై ఓవర్‌పై తారురోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

హైదరాబాద్ టూ కరీంనగర్ ప్రధాన రహదారి కావడంతో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల దాబాల వద్ద ఫ్లై ఓవర్ నిర్మిస్తున్న విషయం విధితమే. కాగా ఫ్లై ఓవర్ పై తారురోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు పూర్తి అయితే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయనుకున్న స్థానికుల కల త్వరలోనే నెరవేరనున్నది. త్వరలోనే ఫ్లైఓవర్ పై రాకపోకలు కూడా ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.



చారి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన నాగారం చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ములుగు పీఏసీఎస్ చైర్మెన్ బట్టు అంజిరెడ్డి.. బాధిత కుటుంబానికి శుక్రవారం పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ ,ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ బాల్‌రాజు ఉపసర్పంచ్ కనకయ్య, నాయకులు కిష్టారెడ్డి, శ్రీశైలం, మల్లేశం, పర్శురాం, శేఖర్, యాదగిరి, ఆనందచారి, భాస్కర్, సతీష్ తదితరులున్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-చేగుంట

మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, రెడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మేకల పరమేష్, రాంపూర్ సర్పంచ్ కాశపోయిన భాస్కర్,లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానం చేశారు, దుబ్బాక నియోజకవర్గం ఎన్నో నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పలు అభివద్ధి పనులకు తమ వంతు సహాయపడుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బక్కి వెంకటయ్య, నాయకులు అమర్నాథ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ- కొల్చారం

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 2022-23 కు సంబంధించి ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. ఇందులో ముస్లిం, సిక్కులు, పార్శీలు, బౌద్ధులు, జైనులు అర్హులని అన్నారు. ఇందుకోసం కుటుంబ వార్షిక ఆదాయం పట్టణాల్లో రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతం వారికి లక్ష 50 వేలు ఉండాలని, ఆసక్తి గల వారు ఈనెల 9వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నూతన అంగన్వాడి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-చిలిపిచెడ్

చిలిపిచేడ్ మండల కేంద్రంలో నూతన అంగన్వాడి 1 కేంద్రంను శుక్రవారం నాడు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఒకే అంగన్వాడి కేంద్రం ఉండటంతో పిల్లలకు ఇబ్బందిగా ఉండేదని, ప్రభుత్వం మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నర్సాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిమాత మాట్లాడుతూ మెరుగైన పోషకాలు అందించి పిల్లలను ఎదుగుదల దిశ వైపు అడుగులు వేయాలని అన్నారు.ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, ఎంపీడీఓ శశి ప్రభ, హెచ్ఎం విట్టల్, శ్రీనుబాబు, గ్రామ వార్డు మెంబర్లు శ్రీకాంత్, రెండు అంగన్వాడి సెంటర్ల టీచర్లు ప్రశాంతి, ప్రమీల ఆయాలు స్వరూప, శ్వేత పాల్గొన్నారు.

వేదసాగుతో అనేక లాభాలు



నవతెలంగాణ-మర్కుక్

వరిలో విత్తనం వెదజల్లే పద్ధతి ద్వారా రైతాంగానికి అనేక లాభాలున్నాయని మండల వ్యవ సాయాధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని ఎర్రవల్లి గ్రామంలో రామోహన్ రెడ్డి రైతు పోలంలో వరి విత్తనాలను వెదజాల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%-30 కేజీల విత్తనం అవసరం ఉంటుందన్నారు. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చవుతుందని, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరముంటుదని, కూలీల ఖర్చు అసలే ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, గ్రామ రైతులు, తదితరులున్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు సర్వే



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని నాగరాజు పల్లి, సంతోష్ నగర్, అప్పలాయ చెరువు, రాంపూర్ గ్రామాల్లో శుక్రవారం బడి బయట సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో 6 -14 సంవత్సరాల్లోపు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సీఆర్పీలను ఆదేశించారు. ఎవరైనా బడి బయట పిల్లలు ఉంటే బడిలో చేర్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 18 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో బడి బయట ఉండే పిల్లల సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు, అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై దాడి చేసిన అరాచక శక్తులను శిక్షించాలి



నవతెలంగాణ- చేగుంట

ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ డిమాండ్ చేశారు. చేగుంట మండల కేంద్రం మక్క రాజుపేట రోడ్డులో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వద్ద బీఎస్పీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను అణచివేయాలన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బీజేపీ, విహెచ్ పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయునికి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు వత్తాసు పలకటం విచారకరమన్నారు. అరాచక శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లం, నర్సింలు, మహేషు, ప్రభాకరు, దేవదాసు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేట

బీజేపీ, విశ్వహిందూ పరిషత్ వారు టీచర్‌ని అడిగిన వినాయక చందా ఇవ్వనందుకే ఆగస్టు నెలలో జరిగిన విషయాన్ని పనిగట్టుకొని 4 నెలల తర్వాత ఇప్పుడు టీచర్‌ను కించపరిచారని, విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదని ఆ టీచర్‌పై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు డిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తయ్య, పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ ఆ టీచర్‌పై ఫిర్యాదు చేయాలనుకుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలికానీ, ఆ టీచర్ ని అవమానించి, బలవంతంగా గుళ్ళోకి తీసుకెళ్ళి బొట్టు పెట్టి క్షమాపణ చెప్పించడం దుర్మార్గమన్నారు. టీచర్ ను ఆవమాన పరిచిన వారందరినీ పోలీసులు గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి కార్తిక్, వంశీ ప్రదీప్, సందీప్, ప్రణయ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జున స్వామి జాతరలో రుద్రయాగం

సామూహిక సత్యనారాయణ వ్రతాలు, బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆలయనిర్మాణదాత నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాలుదాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్ర వారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రుద్రయాగం నిర్వహించారు అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నియమానిష్టలతో నిర్వహించారు. అనంతరం సాయంత్రం మల్లికార్జున స్వామి దేవాలయం చుట్టూ బండ్లు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. బిజెపి నాయకులు గంగారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా, గ్రామస్తులు విజయ్ కుమార్ గుప్తా నవీన్ గుప్తా, కోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

8న పద్మశాలి సిద్దిపేట జిల్లా కార్యవర్గం ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-సిద్దిపేట

పద్మశాలి సంఘం సిద్దిపేట జిల్లా కార్యవర్గం ఈ నెల 8న ప్రమాణస్వీకారం చేయనున్నట్టు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఫారుక్ హుస్సేన్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ హ్యాండ్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్, పద్మశాలి ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సిద్దిపేటలోని వడ్డేపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలి బంధువులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బూర మల్లేశం, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, కోశాధికారి డాక్టర్ స్వామి, సిద్దిపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజేశం, రాష్ట్ర బాధ్యుడు వంగరి శ్రీశైలం, జిల్లా నాయకులు దేవేందర్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, వెంకన్న, జోగు బిక్షపతి, వడ్డేపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

జీవన ఎరువులు(పి యస్.బి.) పాస్పరస్ సాలిబుల్ బ్యాక్టీరియా వాడకం పైన రైతులకు సాంకేతిక సలహాలు ఇచ్చినట్లు గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ రైతు సంగారి రవీందర్, పోలంలో జీవన ఎరువుల, వాడకంపైన, సాంకేతిక సలహాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. భూముల్లో లభ్యం కాని రూపంలో ఉన్న భాస్వరాన్ని, ఈ పి.యస్ బి, బ్యాక్టీరియా జాతులు లభ్యత రూపంలోకి మార్చి మొక్కలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా (పి.యస్.బి.)ఒక ప్యాకేటు రెండు కేజీలు లేదా ఒక లీటరు, ఒకఎకరానికి, చోప్పున వాడితే హెక్టారుకు ఒకబ్యాగు డి.ఎ.పి.వినియోగాన్ని ఆదా చేసుకోవాలన్నారు. దీని వాడకం ద్వార నాణ్యమైన పంట దిగుబడి, చీడపీడల బారి నుండి పంటను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ నర్సింలు, మహిళ రైతులు, పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్

సర్పంచ్ వంజరి శ్రీనివాస్



నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని గ్రామ సర్పంచ్ వంజరి శ్రీనివాస్ శుక్రవారం సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన సిద్ధమైన సుగుణ రూ16 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాలేరు శ్రీనివాస్ సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం గ్రామాల్లో ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ రంజిత్, పి నరసింహారెడ్డి, కమ్మర్ రవి, జి రమేష్, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలకు ఆరోగ్య భద్రత కల్పించాలి



నవతెలంగాణ-రాయపోల్

ఇటీవల సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఎంపీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌లు కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి రూ10 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి గౌడ్, విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసీ చైర్మన్



నవతెలంగాణ రాయపోల్

రాయపోల్ ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుమారుడు సతీష్‌ను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, ఆత్మకమిటి డైరెక్టర్ మురళి గౌడ్, నాయకులు విష్ణు, రాజు, స్వామి, నవీన్ తదితరులు ఉన్నారు.

మన ఊరు మన బడి పనులను పరిశీలించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న మన ఊరు మనబడి పనులను ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గవ్వల గణేష్ తదితరులు ఉన్నారు

మల్లారం శివారులో పులి సంచారం



నవతెలంగాణ - చిన్నకోడూరు

చిన్నకోడూరు మండల పరిధిలోని మల్లారం గ్రామ శివారులో పులి సంచరిస్తుందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు సందర్శించారు. మల్లారం శివారులో గ్రామ సర్పంచ్ చుంచు జ్యోతి ఆంజనేయులు పంట పొలాల్లో పడిన పులి పాదాల గుర్తులను చూసిన గ్రామస్థులు అనుమానంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా శుక్రవారం ఉదయం సంబంధించిన ప్రాంతంలో పాద గుర్తులను పరిశీలించి పులి సంచరిస్తుందని నిర్ధారించారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా పులి కనబడితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.



బడి ఈడు పిల్లలను బల్లో చేర్పించాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని దొమ్మాట గ్రామంలో శుక్రవారం బడి బయట పిల్లలను బడిలో చేర్పించే సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గాడి రాజు శుక్రవారం అన్నారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బడిఈడు పిల్లలు తప్పకుండా బడిలో ఉండాలి 6 నుంచి 14 సంవత్సరాల వరకు ఏ ఒక్క విద్యార్థిని, విద్యార్థిలు బడి బయట ఉండకూడదని తెలిపారు. అదే మాదిరిగా సంస్థ 15 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలు కూడా విద్యాసంస్థల్లోనే ఉండాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం అన్నారు. ఈ సర్వే ద్వారా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా జనవరి 6 నుంచి 18 వరకు ఇంటింటి సర్వే లో భాగంగా మన దొమ్మాటలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సింహాచలం , వార్డు మెంబర్స్, వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి చింతకాయల సంతోష్ కుమార్, దొమ్మాట పంచాయతీ కార్యదర్శి బిక్షపతి, అంగన్వాడి ఉపాధ్యాయులు,ఇందిరా , ఏసుమని, సునీత, శ్యామల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రజిత తోపాటు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

లింగరాజుపల్లిలో అన్నప్రాసన



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగరాజు పల్లిలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కేతా కనకరాజు హాజరై గర్భవతులు బాదంతలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య శ్రేయస్ కొరకు ఆహా లోపం జరగకుండా రోగ నిరోధనశక్తి పెంచేందుకు అంగన్వాడి పాఠశాల అందించే పౌష్టిక ఆహారం ఎంతో లాభ సాధికారమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ , పంచాయతీ కార్యదర్శి భరద్వాజ్ , సీఏ సంగీత అంగన్వాడీ ఉపాధ్యాయురాలు యశోద, అంగన్వాడి ఆయా పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనాలు ఇవ్వాలి







• సీఐటీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

నవతెలంగాణ-మిరుదొడ్డి

కేంద్ర ప్రభుత్వం పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా కార్మికుల నుంచి శ్రమదోపిడి చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ స్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆశ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేయాలనే కుట్రను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పనిభారం మోపుతూ కనీస వేతనం ఇవ్వకుండా పారితోషకం ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ ఉదయశ్రీకి వినతి పత్రాన్ని అందజేశారు.

నవ తెలంగాణ- దౌల్తాబాద్ : అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అంగన్వాడి సీఐటీయూ కార్యవర్గ సభ్యురాలు లక్ష్మి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు విధిస్తూ స్కీం వర్కర్లను మోసం చేస్తుందని విమర్శించారు. 45వ ఐ ఎల్ సి సిఫారసుల ప్రకారం స్కీం వర్కర్లందరికి కనీస వేతనం నెలకి రూ.26 వేలు ఇవ్వాలన్నారు. స్కీమ్ వర్కర్ల అందరికీ రిటైర్మెంట్ పెన్షన్ కనీసం రూ.10000లు, ప్రావిడెంట్ ఫండ్,ఈఎస్ఐ,గ్రాడ్యుటి మొదలైన సామాజిక భద్రత చర్యలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచి స్కీమ్ ల బలోపేతానికి కృషిచేసి దేశంలో పేద,బడుగు, బలహీన వర్గాలకు విద్యా,వైద్యం, పౌష్టికాహారం సంపూర్ణంగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని లేనియెడల భవిష్యత్తులో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధపడతారని హెచ్చరించారు.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్ : స్కీముల ప్రైవేటీకరణ ఆపి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ అన్నారు. శుక్రవారం అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దేశవ్యాప్తంగా 72 స్కీములు పనిచేస్తున్నాయని సుమారు ఒక కోటి మంది ఉన్నారని స్కీములను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. స్కీంల ప్రైవేటీకరణ ఆపి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కనకయ్య, శశిరేఖ, రమణి, కనకవ్వ, పోషవ్వ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలి



గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని గజ్వేల్ జీఎంఆర్ కళశాల మాజీ ప్రిన్సిపాల్, ఇంగ్లీషు భాష నిష్ణాతులు, వంటేరు గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10, తరగతులు చదివే విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్ క్లాసులను 3 గంటల పాటు అర్థమయ్యే రీతిలో బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి సృజనాత్మకత, నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. అనంతరం ఉపాద్యాయులు గోపాల్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మూర్తి, ఉపాద్యాయులు శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, రమణారావు, విద్యాధర్ రెడ్డి, వందన, భ్రమరంభ, లావణ్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

దూల్మిట్టలో మండల స్థాయి టీఎల్ఎం మేళా

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలలో టి ఎల్ ఎం మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం ను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు ఇవి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు తోడ్పడతాయని ఆయన తెలిపారు జిల్లా స్థాయిలో ప్రతి సబ్జెక్టు నుండి మూడు చొప్పున ఎంపిక చేసి పంపిస్తారని ఆయన తెలిపారు ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకు ఉపయోగపడతాయని ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వతనీయత పెరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ పోతరాజు లింగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన రాయపోల్ మండల కేంద్రం ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని మెదక్ పార్లమెంటు సభ్యులు, బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీటీసీ యాదమ్మ కుమారుడు సతీష్ ని ఓదార్పు అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు. కార్యకర్తలను నాయకులను పార్టీ ఎల్లప్పుడు కంటికి రెప్పలా చూసుకుంటుందని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, గణేష్, రామచంద్రన్ గౌడ్, విష్ణు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన రేషన్ డీలర్‌లు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ కలిసిన రేషన్ డీలర్లు కలిసి గోదాం నుంచి వచ్చే రేషన్ బియ్యం తూకంలో సరిగ్గా రాకపోవడంతో డీలర్లు ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఉన్నత అదికారులు తక్షణమే మిరుదొడ్డి గోదాం వద్ద తూకం వేసే మిషన్ వే బ్రిడ్జి (ధర్మకంటా) వేయాలన కోరారు. వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టి కి తీసికెళ్ళి సమస్య పరిష్కారం చేస్త అని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం రేషన్ డీలర్లు నాగభూషణం , రఫీ,. కో ఆప్షన్ మెంబర్ హైమదు తదితరుల కలిశారు

రానున్న ఎన్నికల్లో బీఎస్పీ విజయం ఖాయం

నవతెలంగాణ-తోగుట

బిఎస్పీకి లభిస్తున్న ప్రాధాన్యత చూసి రాష్ట్ర ప్రభుత్వం ఓర్చుకోలేక పోతుందని బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్స రవీందర్,దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఫోన్ హ్యాక్ చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దురుమార్గమైన చర్య అన్నారు. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీల రాజ్యాధి కారం లభిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో బిఎస్పీ అధికారంలోకి వస్తుం దని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తా మన్నారు.పెట్రోల్, డీజల్,గ్యాస్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బస్సు ఛార్జీలు పెంచి పేదల డబ్బులు గుంజుకుంటుందన్నారు.అగ్రవర్ణాల పాల నను అంత మొందించేందు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనాజిపూర్ సంజీవ్, జీడిపల్లి రమేష్,రాయపోల్,దౌల్తాబాద్ మండలాల అధ్య క్షులు సొక్కం స్వామి,నక్క నర్సింలు పాల్గొన్నారు.

వరి పంటలకు భాస్వరం అవసరం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని ఇటిక్యాల గ్రామ రెవెన్యూ గ్రామమైన కొత్తపేట గ్రామంలో రైతులకు వరికి భాస్వరం అవసరం పై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు కావలసిన వివిధ రకాల పోషకాలపై అవగాహణ కల్పించడం జరిగింది అన్నారు. భాస్వరం అనే పోషకం వేర్ల పెంపకం,మొక్క ఎదుగుదలకు చాల అవసరం అన్నారు. డి ఏ పి మరియు కంప్లెక్ ఎరువుల ద్వారా పంటలకు అందుతుంది అని అంతెలిపారు. భాస్వరం భూమిలో సూక్ష్మ జీవులను కరిగించి తిరిగి మొక్కలకు ఉపయోగపడుతుందని తెలిపారు. సుమారుగా ఎకరాకు 500 మీ. మీ భాస్వరాన్ని అన్ని పంటల కు ఉపయోగించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ కాళిల్ రైతు నర్సింహ రెడ్డి కూలీలు తదితరులు ఉన్నారు.